ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 148 | పేజీలు: 6 | వెల: రూ.3/- | ఆదివారం 6 సెప్టెంబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# ప్రజా సమస్యలు కేసీఆర్ ప్రస్తావించరా?

## ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదు... వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ.22 కోట్లు ఖర్చు

**సీట్లు పెరిగితే 117 గెలుస్తాం**

**ఇప్పుడున్నవే అయితే 90 గెలుస్తాం**

**కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా?**

**నకిరేకల్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి**

**వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి ప్రారంభం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**



ఏ విషయంపైనైనా చర్చించేందుకు తాను సిద్ధమన్న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రావాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం, స్థానిక రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏడాదిపాటు రాకపోతే తొలగిస్తామని, వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ.22 కోట్లు ఖర్చయ్యిందని, ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదని అన్నారు. ప్రజల సొమ్ము తిని ప్రజా సమస్యలు ప్రస్తావించరా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అనే మొక్కను తెలంగాణలో మొలకెత్తనివ్వమని, సిరిసిల్ల, సిద్దిపేటలోనూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈ నెలఖరుకు వస్తా, సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా, వచ్చే నెలలో సిద్దిపేటకు వస్తా, కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా?, సీట్లు పెరిగితే 117 సీట్లు గెలుస్తాం, ఇప్పుడున్న సీట్లే ఉంటే 90 సీట్లు గెలుస్తాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన పోవాలి పాపాల భైరవుడు రావాలి అని వాళ్లు కోరుకుంటున్నారని, తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. మీ జిల్లాకు ఒకేసారి మూడు ఎమ్మెల్సీ పదవులను ఇచ్చామని, కేసీఆర్ సీఎం అయితే వాళ్ల కుటుంబసభ్యులకు పదవులు ఇచ్చారని, తమ ప్రభుత్వంలో ఉద్యమకారుల పిల్లలకు పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. అందరిలాగానే బీఆర్ఎస్ కార్యకర్తలకూ రేషన్‌కార్డులు, సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తల ఇళ్లలో ఉచిత కరెంట్ వస్తోందంటే మా ప్రభుత్వం కృషి కాదా అని సీఎం ప్రశ్నించారు. మేం ఇచ్చిన రైతుభరోసా నిధులను ఎవరైనా బీఆర్ఎస్ కార్యకర్తలు వద్దన్నారా అని అడిగారు. సంపాదన పోయిందని బావ, బామ్మర్ది ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు. నాకు చదువు లేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. చదువు లేకపోయినా నాకు సంస్కారం ఉంది. నాకు సంస్కారం ఉంది కాబట్టే మీరు రోడ్లపై తిరుగుతున్నారు. నాకు సంస్కారం ఉంది కాబట్టే కొండా సురేఖ, సీతక్కతో రాఖీ కట్టించుకున్నా. ఎక్కడ ఆస్తి ఇవ్వాల్సి వస్తుందోనని మీరు చెల్లిని బయటకు గెంటేశారు. చెల్లిని బయటకు గెంటేసిన వ్యక్తి ఆడబిడ్డల గురించి ఆలోచిస్తారా?. నాలుగు ఇంగ్లీష్ ముక్కలు వస్తే సరిపోదు. ఆడబిడ్డను చూసుకోవాలి. నీ సంస్కారం ఏంటో నా సంస్కారం ఏంటో అసెంబ్లీకి రా చూసుకుందాం. నేను మంచిగా ఉంటే మీరు ఏదో అనుకుంటున్నారు. బందిపోట్లలా తెలంగాణను దోచుకున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందన్న రేవంత్ రెడ్డి నకిరేకల్ గడ్డా కాంగ్రెస్ అడ్డా అని వేముల వీరేశం నిరూపించారని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉండాలని వీరేశం కోరారని అన్నారు. గత ప్రభుత్వం అమలుచేసిన ఏ పథకాన్ని అయినా రద్దు చేశామా అని అడిగారు. మీరు ఇచ్చిన పథకాలను మరింత మెరుగ్గా ఇస్తున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల రైతులు అనేక రకాలుగా మోసపోయారని, చివరి విడత రైతుభరోసా నిధులు వేయకుండానే గద్దె దిగిపోయారని పేర్కొన్నారు. మీరు ఎగవేసిన రైతుభరోసా రూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశామని, రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ముంచి గద్దె దిగిపోయారని, వడ్ల కొనుగోలు, రైతుభరోసా, వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ ఇస్తున్నామని వెల్లడించారు. మీకు ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి. అన్నీ చర్చిద్దాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం రూ.11 వేల కోట్లు ఇచ్చాం. ఇవాళ కోటి మంది మహిళలు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ఇవ్వడం చూసి కొందరు తట్టుకోలేకపోతున్నారు. మహిళలకు ఉచిత బస్సు రద్దు చేయాలంటూ ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు. సమస్యలు ఏంటో చెప్పాలని ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్నారు. వీలైన ప్రతిచోటా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. కేసీఆర్ ఎప్పుడైనా మహిళల బాగు గురించి ఆలోచించారా?. మహిళలకు పెట్రోల్ బంకులు, సోలార్ నిర్వహణ అప్పగించాం. నిరుద్యోగ యువత ఉసురు పోసుకుని ఇవాళ ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగవని కేసీఆర్ గుర్తుపెట్టుకోవాలి. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి ఆస్పత్రి మొత్తం తిరిగి పరిశీలించారు. ఆస్పత్రిలో అందించబోయే సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నకిరేకల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. రూ.345 కోట్లతో 12 రకాల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సమీకృత మండల కార్యాలయాల సముదాయ నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేశారు.




# కేబినెట్ మార్పు చేర్పులకు కసరత్తు!?

**అసెంబ్లీ సమావేశాలు ముగియగానే కార్యాచరణ**

**ప్రస్తుతం కేబినెట్‌లో మూడు ఖాళీలు**

**నామినేటెడ్ పదవులు కూడా ఒకే సారి భర్తీ**

**సరిగ్గా పని చేయని వారికి తప్పని ఉద్వాసన**

**హైదరాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలనలో అత్యంత కీలకమైన రాజకీయ ఘట్టానికి తెరలేపుతోంది. మంత్రివర్గంలో మార్పుచేర్పులు ,ఖాళీల భర్తీ ప్రక్రియను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానం నుంచి తుది అనుమతి లభించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగియగానే ఈ విస్తరణ ప్రక్రియను పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఈ పరిణామం కేవలం పదవుల పెంపకానికే పరిమితం కాకుండా, పార్టీపై , పాలనపై సీఎం తన పట్టును మరింత బిగించే ప్రక్రియగా కనిపిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ కేబినెట్‌లో సాంకేతికంగా ఖాళీలు ఏర్పడగా, కొండా సురేఖ బర్తరఫ్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రాతినిధ్యంతో పాటు బీసీ మహిళా స్థానం ఖాళీ అయింది. అంటే ప్రస్తుతం మూడు ఖాళీలు ఉన్నాయి. దీంతో పాటు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఉమ్మడి నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రాతినిధ్యాన్ని కల్పించడం సీఎం రేవంత్ ముందున్న ప్రధాన లక్ష్యం. మూడేసి ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, పనితీరు సరిగ్గా లేని కొంతమంది మంత్రుల శాఖలను మార్చడం లేదా వారి స్థానంలో నూతన ముఖాలకు అవకాశం కల్పించేందుకు విస్తృత స్థాయిలో ప్రణాళిక సిద్ధమైంది. కొండా సురేఖను తప్పించిన వెంటనే, నష్ట నివారణ చర్యల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ముగ్గురు కీలక బీసీ మహిళా నేతలకు ఉన్నతమైన నామినేటెడ్ ..మిగతా 2లో



# తెలంగాణ గవర్నర్‌ను కలిసిన ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డి. రాజి రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**

శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ డి. రాజి రెడ్డి తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ను గవర్నర్ భవన్ లో కలిశారు. ఈ సందర్భంగా అక్టోబర్ లో నిర్వహించనున్న విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి సంబంధించిన అంశాలపై విన్నవించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యాన రంగం తీరు తెన్నులపై గవర్నర్ కు వివరించారు . ఉద్యాన రంగంలో ఆధునిక టెక్నాలజీ వినియోగం, నూతన అంశాల పరిశోధన, విద్యా విధానాలను వైస్ ఛాన్సలర్ గవర్నర్ కు తెలిపారు. వర్సిటీ ప్రచారాలను గవర్నర్ కు వివరించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఏ. భగవాన్ ఉన్నారు.

### శ్రీకృష్ణ స్వామి వారి ఆశీస్సులతో ఈ సంవత్సరం సమృద్ధిగా

# వర్షాలు కురిసి రైతాంగం ఆనందంగా ఉండాలి: ఎంపీడీకే అరుణ

**సద్దలోనిపల్లి శ్రీకృష్ణ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మహబూబ్‌నగర్ ఎంపీ డీకే. అరుణమ్మ..**





**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**

శ్రీకృష్ణ స్వామి వారి ఆశీస్సులతో ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం ఆనందంగా ఉండాలని మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు. శనివారం మల్దకల్ మండలంలోని సద్దలోనిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణమ్మ , జిల్లా యువ నాయకురాలు డీకే. స్నిగ్ధ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డికె. అరుణమ్మ మాట్లాడుతూ..శ్రీకృష్ణ స్వామి వారి ఆశీస్సులతో ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం ఆనందంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా ఉండి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామి వారిని ప్రార్థించారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు, మల్దకల్ మండల నాయకులు ,కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

# రైతన్న కంట కన్నీరు రేవంత్ పాలనకు నిదర్శనం

**రైతుల భూములపై 22ఏ నిషేధం ఎత్తివేయాలి..**

**రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే బర్తరఫ్ చేయాలి**

**రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు**

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**గుమ్మడిదలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతన్న పోరుబాట..**

**పటాన్ చెరు, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**






రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెయ్యి రోజుల పాలనలో వ్యవసాయ రంగం విధ్వంసం కావడంతోపాటు.. రైతన్న పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 మోసాల పైన బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన పోరు బాటలో భాగంగా శనివారం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతన్న పోరు బాట కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో విప్లవత్మక మార్పులు తీసుకొని రావడంతో పాటు రైతుని రాజు చేస్తానంటూ ప్రగల్బాలు పలికి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. రైతుబంధు, రైతు బీమా వంటి విప్లవాత్మక పథకాలకు చరమగీతం పాడడంతో పాటు కనీస మద్దతు ధర అందించక రైతన్న పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 సంవత్సరాలు పోరాడిన కేసీఆర్.. రాష్ట్రంలోని మారుమూల గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించడంతో పాటు రైతులకు రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ అందించి వ్యవసాయ రంగానికి అండగా నిలిచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు విద్యుత్ సమస్యల కారణంగా పొలాల్లో మోటార్లు ఆన్ చేసేందుకు వెళ్లిన రైతులు పాముకాట్లకు, ఇతర ప్రమాదాలకు గురైన ఘటనలు ఉన్నాయని, ఆ పరిస్థితులను మార్చేందుకు 24 గంటల విద్యుత్ సరఫరా తీసుకొచ్చిన మహోన్నత నాయకుడు కెసిఆర్ అని గుర్తు చేశారు.

**22ఏ పేరుతో రైతులను వేధించడం సరికాదు**

ప్రస్తుతం జిన్నారం, గుమ్మడిదల తదితర ప్రాంతాల్లో వ్యవసాయ భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆరోపించారు. రైతుల భూములను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి వారిని మానసికంగా, ఆర్థికంగా వేధించడం తగదన్నారు.

రైతుల భూముల విషయంలో జరుగుతున్న పరిణామాలపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై బాధ్యత వహించి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పదవి నుంచి తప్పుకోవాలని, లేకపోతే ముఖ్యమంత్రి ఆయనను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, పరిశ్రమల కోసం కేటాయించిన భూముల విషయంలోనూ అనేక సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే ..మిగతా 2లో



# శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో బాలికలకు ఉచిత సి.బి.పి పరీక్షలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 5 (ప్రభాత ఉదయం)**







లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320+ ఆధ్వర్యంలో పాఠశాలలో, కళాశాలల్లో చదువుతున్న బాలికలకు ఉచిత సి.బి.పి పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రస్తుతం అనేక మంది బాలికలు హిమోగ్లోబిన్ లోపం (రక్తహీనత) లితో పాటు ఇతర రక్త సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ, సరైన అవగాహన మరియు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల సమస్యలు గుర్తించబడకుండా ఉంటున్నాయి.ఈ నేపథ్యంలో బాలికల్లో రక్తహీనతను ముందుగానే గుర్తించడం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం మరియు అవసరమైన వారికి వైద్య సలహాలు అందించాలనే ఉద్దేశంతో లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320+ ఈ ఉచిత సి.బి.పి పరీక్షల కార్యక్రమం లయన్ అనంతుల శివ ప్రసాద్ పూర్వపు జిల్లా గవర్నర్ , హనుమండ్ల రాజి రెడ్డి పూర్వ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ పుట్టిన రోజు సందర్భముగా శ్రీ సరస్వతీ శిశుమందిర్ లో శ్రీకారం చుట్టింది.సి.బి.పి పరీక్షల ద్వారా హిమోగ్లోబిన్ స్థాయి , రక్తానికి సంబంధించిన ఇతర ముఖ్యమైన అంశాలను ప్రాథమికంగా గుర్తించి, అవసరమైన బాలికలకు తదుపరి వైద్య పరీక్షలు, పోషకాహారం , చికిత్సపై తగిన మార్గదర్శకత్వం అందించనున్నారు.“ఆరోగ్యవంతమైన బాలికలు -- ఆరోగ్యవంతమైన కుటుంబాలు -- ఆరోగ్యవంతమైన సమాజం” అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ రోజు న స్థానిక మహిళ డిగ్రీ , పిజి కలాశాలలో 130 విద్యార్థినులకు అలాగే శ్రీ సరస్వతీ శిశుమందీర్ పాఠశాలలో 200 విద్యార్థినులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్, బాలాజీ నగర్, శ్రీనిధి , స్మార్ట్ సిటీ సి.బి.పి పరీక్షలు చేసి రిపోర్ట్ అందజేసి తగు సలహాలు సూచనలు చేసారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా గవర్నర్ మోర భద్రేశం, ఉప గవర్నర్ గుంటుక చంద్ర ప్రకాష్, హనుమండ్ల రాజిరెడ్డి, డా ఎం ఎల్ ఎన్ రెడ్డి, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ , క్లబ్ ప్రెసిడెంట్స్ ఎమ్ గంగాధర్, ఆర్ ప్రభాకర్ రెడ్డి, బి రాజయ్య, పులాల శ్యామ్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# టీచర్స్ డే సందర్బంగా ఉపాధ్యాయులను సన్మానించిన బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్

**పటాన్ చెరు, సెప్టెంబర్5 (ప్రభాత ఉదయం)**




ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకుని ఉపాధ్యాయులకు ఐడిఎ బొల్లారం ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్ ఘనసన్మానం చేసి టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా బొల్లారం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్స్ డే సంబరాలు నిర్వహించారు. ఈ సందర్బంగా బొల్లారం సీఐ సుధీర్ కుమార్ హాజరై పాఠశాల ప్రధనోపాధ్యాయుడు మంగీలాల్, సీనియర్ ఉపాధ్యాయులు విక్టోరియా కి సన్మానం చేసారు.డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామని సీఐ సుధీర్ కుమార్ విద్యార్థులకు తెలిపారు.మన భారతీయ సంప్రదాయంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత పూజనీయంగా భావించే వ్యక్తి గురువు. ‘ఆచార్యదేవోభవ’ అంటూ విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కీర్తిస్తాం. నిజం చెప్పుకోవాలంటే మన తల్లిదండ్రుల కంటే గురువులకే మన గురించి ఎక్కువ తెలుసనడంలో ఎలాంటి సందేహం లేదు. మన తెలివితేటలు, ఆలోచనల గురించి గురువులకే పూర్తిగా తెలుస్తుంది. చదువు మీద శ్రద్ధ తగ్గినట్టనిపించినా మనసు పక్కదారి పట్టినట్టు గుర్తించినా దండిస్తారని,సరైన దారిలో నడిపిస్తారని చెప్పారు. అందుకే గురువును మించిన దైవం లేదంటారు అని సీఐ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న కంట కన్నీరు రేవంత్ పాలనకు నిదర్శనం

**మొదటి పేజీ తరువాయి...**

పేర్కొన్నారు. రైతుల భూముల విషయంలో అక్రమాలు, మధ్యవర్తుల జోక్యం ఉంటే వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించాల్సిన ప్రభుత్వం, ఉన్న భూములపైనే వివాదాలు సృష్టించడం సరికాదన్నారు. రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాలను ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. రైతులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేబినెట్ మార్పు చేర్పులకు కసరత్తు!?

**మొదటి పేజీ తరువాయి...**

పదవులను కట్టబెట్టడం ద్వారా తన సామాజిక వ్యూహాన్ని చాటుకున్నారు. కేబినెట్ హోదా కలిగిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా గద్వాల విజయలక్ష్మి , మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద , కుడా ఛైర్‌పర్సన్‌గా గుండు సుధారాణి లను నియమించడం ద్వారా బీసీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేశామనే సంకేతాన్ని పంపించారు. ఇదే సూత్రాన్ని రాబోయే కేబినెట్ భర్తీలోనూ పాటిస్తూ ఒక బీసీ మహిళకు మంత్రిపీఠం దక్కేలా రేవంత్ ప్రణాళికలు రచిస్తున్నారు.

# శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**పటాన్ చెరు, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**




శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, గొప్ప విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతను చాటుతూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఉపాధ్యాయులను సత్కరించి, వారి సేవలను కొనియాడారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు మరియు ప్రత్యేక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఒక మంచి ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, వారి జీవితానికి సరైన దిశను చూపించే మార్గదర్శి అని అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.అకడమిక్ డైరెక్టర్లు సింహాచలం, మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో ఉపాధ్యాయుల కృషి అమూల్యమైనదని తెలిపారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ హరిప్రియ మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి ఒక ఉద్యోగం మాత్రమే కాదని, అది బాధ్యతతో కూడిన సేవ అని అన్నారు. విద్యార్థుల్లో జ్ఞానంతో పాటు క్రమశిక్షణ, విలువలు, ఆత్మవిశ్వాసం మరియు మానవీయతను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్లు సింహాచలం, మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ హరిప్రియ, వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి



మాట్లాడుతున్న బిషప్ సామ్యూల్ ఫిన్నీ పచ్చిగల్ల

# రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ సేవలు మరువలేనివి

**బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి**

**బుద్వేల్, సెప్టెంబరు 5 (ప్రభాత ఉదయం) :**

యేసయ్య సేవ లో నమ్మకమైన పరిచర్య చేసిన వ్యక్తిగా రాజేంద్రనగర్ మన్నా చర్చి పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ కు పేరుందని పలువురు వక్తలు గుర్తు చేసుకున్నారు. ఇటీవల గుండెపోటు తో మృతి చెందిన రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ భూ స్థాపన కార్యక్రమం శనివారం రాజేంద్రనగర్ సమాధుల తోట లో జరిగింది. అంతకు ముందు రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చిలో మన్నా మినిస్ట్రీస్ రీజినల్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ సీహెచ్ భాస్కర్ రావు, విజయనగరానికి చెందిన రెవరెండ్ డాక్టర్ ప్రేమానందం అధ్యక్షతన జరిగిన ప్రార్థన సమావేశాలలో మన్నా మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు బిషప్ రేచల్ జ్యోతి కామానపల్లి, భీమవరానికి చెందిన బిషప్ సామ్యూల్ ఫిన్ని పచ్చిగల్ల, మన్నా మినిస్ట్రీస్ కు చెందిన బిషప్ ఏం ఎలీషా రాజు (ఏలూరు) , బిషప్ పిల్లి పీటర్ (విశాఖపట్నం) లు మాట్లాడుతూ, 35 సంవత్సరాల పాటు యేసయ్య సేవ ను నమ్మకంగా చేసిన వ్యక్తి రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ అన్నారు. వాక్యానుసారంగా జీవించడం, తప్పును తప్పుగా ఖండించడం, ఏ విషయానైనా ముక్కుసూటిగా చెప్పే స్వభావం ఉన్న వ్యక్తి రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ అన్నారు. రాజేంద్రనగర్ లో అద్భుతమైన దేవుని సేవను జరిగించారని గుర్తు చేసుకున్నారు. జాన్మోజెస్ సతీమణి సిస్టర్ సీహెచ్ ప్రభావతి, కుమారులు జాన్ సామ్యూల్, జాన్ సుందర్ పాల్ లను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. దేవుడు వారికి తోడుగా ఉండాలని ప్రార్థనలు చేశారు. ఈ సమావేశంలో ట్విన్ సిటీస్ పాస్టర్స్ ఫెలోషిప్, పెంతుకోస్థల్ పాస్టర్స్ ఫెలోషిప్, ప్రేయర్ పార్టనర్స్ నెట్వర్క్ ఇండియా, మన్నా, రాక్ చర్చి మినిస్ట్రీస్ ప్రతినిధులు రెవరెండ్ పి విజయ దీవన్, రెవరెండ్ డాక్టర్ మోహన్ బాబు, రెవరెండ్ ప్రసాద్ చౌదరి, రెవరెండ్ టీఎం కుమార్, రెవరెండ్ జోయల్ గుమ్మడి, రెవరెండ్, కిరణ్ పాల్, రెవరెండ్ డాక్టర్ నిరీక్షణ కుమార్, రెవరెండ్ డాక్టర్ కేవీ పాల్, రెవరెండ్ థెరెస్సా పాల్, రెవరెండ్ థామస్ కురియన్, రెవరెండ్ పీఎస్ డేవిడ్, రెవరెండ్ సంజీవ, రెవరెండ్ డాక్టర్ స్టీవెన్ సతీష్ పాల్, రెవరెండ్ డాక్టర్ జీఎస్ విజయ భూషణం, రెవరెండ్ డాక్టర్ ప్రేమానందం (విజయనగరం) ,, రెవరెండ్ జోషి కుమార్ (గంటి) , రెవరెండ్ సుందర్ పాల్, రెవరెండ్ కె నతానియల్, రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, రెవరెండ్ కరుణ్, లతో పాటు వందలాది మంది దైవ సేవకులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రకు సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన సేవలు మరువలేనివి

**సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల్లో బండి రమేష్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**



కూకట్ పల్లి నియోజకవర్గం, భరత్ నగర్‌లోని గవర్నమెంట్ పబ్లిక్ స్కూల్లో భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యారంగ అభివృద్ధికి, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రకు సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏబీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, టెంపుల్ చైర్మన్ మూర్తి, వెంకటేష్ యాదవ్, బాలరాజు, క్రాంతి, రమణ, సంతోష్ తదితరులతో పాటు ఉపాధ్యాయులు రత్నారావు, లక్ష్మీ, రాజారావు మరియు పలువురు పాల్గొన్నారు.

# భూ భారతి పేరుతో భూముల హక్కులను హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**భూముల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ నిరంతర పోరాటం చేస్తాం**

**బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**



భూ భారతి పేరుతో పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతులకు చెందిన భూములను సెక్షన్ 22ఏ పరిధిలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ‘ఛలో ఇందిరాపార్క్--మహా దీక్ష’ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ పాల్గొన్నారు. ప్రజల భూముల హక్కులను పరిరక్షించడంతో పాటు రైతులు, సామాన్య ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు బీజేపీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఆయన ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలకు సంబంధించిన భూములపై హక్కులను కాపాడేందుకు బీజేపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని కంచి మహేందర్ పేర్కొన్నారు. పేదలు, రైతులు,మధ్యతరగతి కుటుంబాల భూ హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజల భూముల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుంది” అని ఆయన స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ మోసపూరిత ఆరు గ్యారంటీలను నమ్మి ఓట్లేసిన ప్రజలను నేడు వంచించింది

**ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సక్రమంగా ఏ ఒక్కటి నెరవేర్చలేదు**

**ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకలు**

**ఇతర నియోజకవర్గాలకు చెందిన వారికి ఇళ్లు కేటాయించినట్లు ఆధారాలతో సహా చూపించేందుకు సిద్ధం**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**




కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు మూసాపేట్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహం నుండి జనతా నగర్ చిత్తారమ్మ గుడి వరకు నిరసన ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై, నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత ఆరు గ్యారంటీలను నమ్మి ఓట్లేసిన ప్రజలను నేడు ఆ పార్టీ పూర్తిగా వంచించిందని, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా నెరవేర్చలేకపోయిందని, మహాలక్ష్మి, చేయూత వంటి పథకాలన్నీ కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. రూ.4 వేల పింఛన్, ఇందిరమ్మ ఇళ్ల వంటి హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో మంత్రి పొంగులేటి అవకతవకలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే ఆరోపించారు. సొంత నియోజకవర్గానికి కాకుండా ఇతర నియోజకవర్గాలకు చెందిన వారికి ఇళ్లు కేటాయించినట్లు ఆధారాలతో సహా చూపించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలైన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి, లేనిపక్షంలో ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటాలను మరింత ఉధృతం చేస్తుంది అని ఆయన హెచ్చరించారు. ఈ అసమర్థ ప్రభుత్వం నివాస గృహాలను 22 ఏ నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను పీడిస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త సతీష్ అరోరా, డివిజన్ మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి తిరుపతి, ముఖ్య నాయకులు, మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు







**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 5, (ప్రభాత ఉదయం)**

శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, పాటలు తదితర కార్యక్రమాలు నిర్వహించి ఉపాధ్యాయులను సత్కరించారు.పాఠశాల ప్రధానాచార్య మోర రణధీర్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి, నైతిక విలువలను విద్యార్థుల్లో పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు.విద్యార్థులు మాట్లాడుతూ తమ జీవితాలకు దిశానిర్దేశం చేస్తున్న గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మానం చేసి, సర్టిఫికెట్ లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి కోల అన్నారెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, అప్పిడి వకుళా దేవి, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, మేచినేని దేవేందర్ రావు, కొత్తూరి ముకుందశీ, కొంజర్ల మహేష్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులల శ్యామ్, గట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అక్షరానికి ఆత్మబంధువు... విద్యార్థులకు మార్గదర్శి గురువు

**గచ్చిబౌలి జెడ్‌పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయుల సన్మానించిన సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్**

**శేరిలింగంపల్లి : సెప్టెంబర్ 5,( ప్రభాత ఉదయం)**



తల్లి తొలి గురువైతే... అజ్ఞానపు చీకట్లను పారద్రోలి సన్మార్గంలో నడిపించే ఉపాధ్యాయుడే నిజమైన ప్రగతి ప్రదాత అని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి సీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గురువుల సేవలను కొనియాడుతూ పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను ఆయన ఘనంగా సత్కరించారు. సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అపారమైనదని సీపీ చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన అత్యంత ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయులకు ఇచ్చే గొప్ప బహుమతి అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, రోడ్డు భద్రత, డ్రగ్స్ రహిత సమాజం, సైబర్ భద్రతపై అవగాహన పెంచడంలో పోలీసులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



**విద్యార్థులతో ముఖాముఖి సందేహాల నివృత్తి**

ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సీపీ ఎంతో ఓపికగా సమాధానమిచ్చారు:

హెల్మెట్, సీట్‌బెల్ట్ ప్రతి ఒక్కరూ ధరించాలని, రోడ్డు భద్రత అందరి బాధ్యత అని సీపీ తెలిపారు. మహిళల భద్రత కోసం షీ టీమ్స్ నిరంతరం రక్షణగా ఉంటాయని, ఆపదలో డయల్ 100 లేదా 112 ను సంప్రదించాలని సూచించారు. డ్రగ్స్ విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎలాంటి సమాచారమున్నా పోలీసులకు తెలియజేయాలని కోరారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీ బ్యాంక్ వివరాలు ఎట్టిపరిస్థితుల్లోనూ పంచుకోవద్దని హెచ్చరించారు.




గచ్చిబౌలిలోని జెడ్ పిహెచ్ స్కూల్లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్ని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సిపి రమేష్ తో పాటు పోలీస్ అధికారులు..

**ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం**

ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన హెచ్ఎం రెహానా బేగం, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మునీర్ అహ్మద్‌లను సీపీ రమేష్ ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, మాదాపూర్ ఏసీపీ శ్రీధర్, రాయదుర్గం సీఐ భూపతి, ఇతర పోలీస్ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు కాంగ్రెస్ నయవంచన

**విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం**

**విద్యార్థుల హామీల అమలుకు మహాధర్నా..**

**అంబేద్కర్ చౌరస్తా నుంచి బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు భారీ ర్యాలీ**

**,ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రభుత్వంపై పోరాటం ఉధృతం**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్05(ప్రభాత ఉదయం)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు కావస్తున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన 420హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు,రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాలతో శనివారం రాజేంద్రనగర్ పట్టణంలో విద్యార్థుల మహాధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తా నుంచి బుద్వేల్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ర్యాలీ రాజేంద్రనగర్ ప్రాంతంలో కొనసాగింది.ఈ మహార్యాలీలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,మాజీ శాసనమండలి చైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్ పాల్గొని విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తుందని మాజీమంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ కార్తీక్ రెడ్డి ఆరోపించారు.ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీతో ప్రత్యేక



సమావేశం నిర్వహించి నిరుద్యోగ ప్రకటనను విడుదల చేశారని,విద్యార్థులు,నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చారని పేర్కొన్నారు.ముఖ్యంగా పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్,ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉపకార వేతనాలు,ఇతర విద్యా సదుపాయాల కల్పనకు సంబంధించి అనేక వాగ్దానాలు చేశారని తెలిపారు.అయితే ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు కావస్తున్నప్పటికీ విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ పేద విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్,ఉపకార వేతనాలు మరియు ఇతర సదుపాయాలను సక్రమంగా అందించే పరిస్థితి ప్రభుత్వంలో లేదని ఆరోపించారు.ఎన్నికల సమయంలో విద్యార్థులు,నిరుద్యోగ యువతను ఆకర్షించేందుకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు భారత రాష్ట్ర సమితి పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.విద్యార్థులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు,వాగ్దానాలను నెరవేర్చని ప్రభుత్వంపై పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ప్రజలకు,విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు భారత రాష్ట్ర సమితి పార్టీ పోరాటం ఆపబోదని నాయకులు



హెచ్చరించారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా ఇప్పటికీ నిరుద్యోగ భృతి చెల్లించకపోగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయలేదన్నారు.విద్యార్థులకు పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్ల సమన్వయకర్త కోలన్ సుభాష్ రెడ్డి,ఎస్.వెంకటేష్,శీలం తిరుపతిరెడ్డి,గుమ్మడికుమార్,నరేందర్(చిన్న) ,కొనమోళ్ల శ్రీనివాస్,నాగరాజు,పోయిల జీవన్‌దాస్,ముక్రం, జహీరుద్దీన్, నయీమ్ భాయ్,ఎడ్లకాడి సూర్యం,వీర్లపల్లి నవీన్,ఎర్రోళ్ల యాదయ్య, వెంకట్‌రెడ్డి,రాముయాదవ్,రమేష్ ముదిరాజ్, ప్రేమ్, ప్రొఫెసర్ రవీందర్,బండ్ల నరేందర్‌తో పాటు వందలాది మంది పార్టీ నాయకులు, విద్యార్థులు,కార్యకర్తలు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## శివరాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**ఉపాధ్యాయులను సన్మానించిన పాఠశాల అభివృద్ధి కమిటీ**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**

శివరాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినము పురస్కరించుకొని పాఠశాలలో 80 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గురువు చెప్పిన విషయాలు అన్ని జాగ్రత్తగా విని విజ్ఞానాన్ని సంపాదించి ఉన్నతమైన స్థానాలను అధిరోయించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూక్యా శ్రీను నాయక్, టీచర్లు సుదర్శన్,జనార్ధన చారి,నర్సింహ చారి,రూపా దేవి,ప్రమీదా,పద్మ,మహేశ్వరి, యామిని, సురేష్,ఎట్టప్ప,మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడమే కోసం నిరంతరం కృషి: ఎమ్మెల్యే

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**



ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటున్న రాజేంద్రనగర్ ఎంఐఎం ఇన్చార్జ్, ఎమ్మెల్యే ముబీన్

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎంఐఎం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఎంఐఎం పార్టీ ఇన్చార్జ్, బహదూర్ పుర ఎమ్మెల్యే ముబీన్ తెలిపారు. మిషన్ వారం హసన్ నగర్ శాస్త్రిపురం ప్రాంతాలలో ఏఐఎంఐఎం అధ్యక్షుడు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ , ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు బహదూర్‌పురా ఎమ్మెల్యే, ఇంచార్జి రాజేంద్రనగర్ మహ్మద్ ముబీన్ , మాజీ కార్పొరేటర్ హబీబ్ జైన్ ఆరిఫ్‌తో కలిసి మాజీ కార్పొరేటర్ శివరాంపల్లి ఐఐఎంఐఎం ప్రైమరీ యూనిట్ ప్రిన్సిడెంట్ మహమూద్ , వార్డు ప్రాథమిక విభాగం సభ్యుడు రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని శాస్త్రిపురం డివిజన్‌లోని హసన్‌నగర్‌లోని రజా ఇలాహి మసీదు, మదీనా మసీదు సమీపంలో ప్రిసిడెంట్ మహ్మద్ రబ్బానీ ఐమిమ్ ప్రైమరీ యూనిట్ ప్రిసిడెంట్ మహ్మద్ సోహైల్ ఎయిమ్ ప్రాథమిక యూనిట్ ప్రిసిడెంట్ మహ్మద్ జమీల్ , పార్టీ కార్యకర్తలు , జిహెచ్ఎంసి అధికారులు పర్యటన నిర్వహించారు. పర్యటన సందర్భంగా, సరైన పద్ధతిలో లేని అవుట్‌లెట్‌ల వల్ల కొనసాగుతున్న మురుగునీటి సమస్య తీవ్రంగా ఉందని గుర్తించారు. అవసరమైన పనులకు ఇప్పటికే అనుమతి మంజూరు చేయబడినప్పటికీ, అవుట్‌లెట్‌లకు సంబంధించిన సమస్యలు పెండింగ్‌లో ఉండటం వల్ల పనులు ఆలస్యమయ్యాయి.స్థానిక నివాసితులకు ఉపశమనం కలిగించేలా, ఈ సమస్యను పరిష్కరించి, ఎటువంటి జాప్యం లేకుండా సోమవారం నుంచే పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు.ది

## నేడు గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ లో సరఫరాల అంతరాయం

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 5(ప్రభాత ఉదయం)**

గగన్‌పహాడ్ విద్యుత్ సెక్షన్‌లో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ హర్షవర్ధన్ తెలిపారు. ఇందిరా గాంధీ సొసైటీ సబ్-స్టేషన్ పరిధిలోని ఫీడర్లలో పిటిఆర్-1 సామర్థ్యాన్ని 12.5 ఎంవి ఏ నుండి 16 ఏం వి ఏ కు పెంచేందుకుఉదయం 08:00 గంటల నుండి. 18:00 గంటల వరకు అక్షయ ఫీడర్, హౌసింగ్ సొసైటీ ఫీడర్, శివాజీ నగర్ ఫీడర్, శ్రీ రామ్ కాలనీ (జల్ పల్లి) ఫీడర్, త్రిశూల్ మెటల్ ఫీడర్, పద్మశాలి పురం ఫీడర్, పహల్ ఫుడ్స్ ఫీడర్ నుండి శివమాన్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వెంకటేశ్వర కాలనీ, శ్రీరామ్‌నగర్, లంబాడి బస్తీ, శివాజీ నగర్ ఇండస్ట్రియల్ ఏరియా ఁ శివాజీనగర్ కాలనీ, జల్పల్లి, రాంరామ్ కంపెనీ, ఇండస్ట్రియల్ ఏరియా సర్వీసింగ్ గల్లీ, ఇండస్ట్రియల్ ఏరియా, పద్మశాలి పురం, మధుబన్, టీఎస్జీవో కాలనీ, ఆప్కో కాలనీ, ఇండస్ట్రియల్ ఏరియా, ఇండస్ట్రియల్ గాంధీ ఏరియా, ఇండస్ట్రియల్ ఏరియా, ఉదయం 10:30 గంటల నుండి 11:00 గంటల వరకు 11 కేవీ మీనాక్షి ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన మీనాక్షి పేపర్ ఇండస్ట్రీ, సత్రమాయ్ మెయిన్ రోడ్ గ్రామం,ఉదయం 11:00 గంటల నుండి 11:30 గంటల వరకు 11 కేవీ గగన్‌పహాడ్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన గ్రీన్ సిటీ, జల్పల్లి, శివాజీ నగర్ మొదలైనవి, ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మీనా కెమికల్ ఫీడర్, మెట్రో మాల్ ఫీడర్, 1 పిలికాన్ రబ్బర్ ఫీడర్, ఆర్ ఇ సి ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఇండస్ట్రియల్ ఏరియా, పుకత్‌నగర్, మెట్రో మాల్, గగన్‌పహాడ్ విల్, ఎస్సీ కాలనీ, కయ్యూమ్ వెంచర్, కరాచీ బేకరీ, గౌశాల పుకత్‌నగర్, ఇండస్ట్రియల్ ఏరియా, ఆర్ఇసి, బడ్వెల్ రైల్వే స్టేషన్, పరివార్ ధాబా, ప్రెస్టీజ్, డైమండ్ కాంటా మొదలైనవి,ఉదయం 10:30 గంటల నుండి. 11:00 గంటల వరకు శివాజీ నగర్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శివాజీ నగర్ పారిశ్రామిక ప్రాంతం ఁ శివాజీనగర్ కాలనీ లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.




## ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పడమే కాకుండా వారిలోని సృజనాత్మకత, సమాజ నిర్మాణానికి బాటలు వేస్తారు

**బాలానగర్ పోలీసుల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్‌లో గురువులకు సన్మానం, విద్యార్థులకు అవగాహన**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం బాలానగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేశ్ ఆదేశాల మేరకు బాలానగర్ లా అండ్ ఆర్డర్ సీఐ జి. ప్రశాంత్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ జి. ప్రశాంత్ మాట్లాడుతూ "విద్యార్థులకు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందిస్తూ సమాజ నిర్మాణానికి పునాదులు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవి. 'ఒక ఉపాధ్యాయుడు వందలాది మంది భవిష్యత్తును తీర్చిదిద్దగలడు' అన్న సూక్తిని నిజం చేస్తూ, రేపటి పౌరులను తీర్చిదిద్దుతున్న గురువులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన ముఖాముఖిలో ఇరువురు సీఐలు విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ధరించడం, మైనర్ డ్రైవింగ్ చేయకపోవడం, రోడ్డు భద్రతా నియమాలు పాటించడంపై మార్గదర్శనం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితులతో ఓటీపీలు, బ్యాంకు వివరాలు పంచుకోవద్దని హెచ్చరించారు. మాదకద్రవ్యాల నివారణ, అవగాహనలో భాగంగా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, అత్యవసర సమయాల్లో భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని లేదా '100 / 1930' సాయం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు ఆసక్తికరంగా సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్వేతా, పాఠశాల ప్రధానోపాధ్యాయిని (హెచ్ఎం) అరుణ జ్యోతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాటేదాన్ డివిజన్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..కన్నుల పండువగా ఉట్టి కొట్టడం,కోలాటాలు,నృత్య ప్రదర్శనలు**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్05(ప్రభాత ఉదయం)**



రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్‌లో శ్రీకృష్ణాష్టమి పర్వదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు కాటేదాన్ డివిజన్ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో,అత్యంత వైభవంగా కొనసాగాయి.ఉట్టి కొట్టడం,కోలాట నృత్యాలు,శక్తి వేషాలు,డీజే వాయిద్యాల నడుమ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శోభాయమానంగా జరిగాయి.జై శ్రీకృష్ణ అంటూ భక్తులు,యువకులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.చిన్నారులు,విద్యార్థులు ప్రదర్శించిన ప్రత్యేక నృత్య కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.శ్రీకృష్ణ తులాభారం కార్యక్రమం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ సర్వమానవాళికి దిక్సూచి చూపిన శ్రీకృష్ణ భగవానుడి జన్మదిన వేడుకలు కాటేదాన్ డివిజన్‌లో ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయమని హర్షం వ్యక్తం చేశారు.కృష్ణుడి లీలలు మానవాళికి జ్ఞానం,భక్తి,యోగం,మోక్షానికి సంబంధించిన గొప్ప సందేశాన్ని అందించాయని అన్నారు.భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు మానవ జీవితానికి అవసరమైన అనేక విలువైన సందేశాలను అందించారని,ఆ సందేశాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించే విధంగా కృషి చేయాలని సూచించారు.ప్రతి సంవత్సరం శ్రీకృష్ణుడు అందించిన భగవద్గీత సందేశాలను గుర్తు చేసుకుంటూ కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు.ఇంత పెద్ద ఎత్తున కన్నుల పండువగా వేడుకలను నిర్వహించిన భక్తులకు,సంఘాల నాయకులకు మరియు కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.సాంప్రదాయ,ఆధ్యాత్మిక విలువలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.పండుగలు ప్రజల మధ్య ఐక్యతను,సోదరభావాన్ని పెంపొందిస్తాయని,అందరూ కలిసికట్టుగా ఇటువంటి ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఉట్టి కొట్టడం,కోలాటాలు,శక్తి వేషాలు,సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు భక్తులను,ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.విద్యార్థినీ,విద్యార్థులు ప్రదర్శించిన ప్రత్యేక నృత్య ప్రదర్శనలు వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చాయి.ఈ కార్యక్రమంలో జంపుల బాగుందా,లక్ష్మణ్ నాయక్,వెంకటన్న గుప్తా,అశోక్ కుమార్,సెంట్రింగ్ శంకర్,నరసింహ,కింగిరి శేఖర్,ప్రవీణ్,సన్నీ,రామకృష్ణ,నరేష్,టీవీ9 శ్రీను,ముంబై రవి,తిమ్మప్ప,సంతోష్ రాజు,సురేష్,జితేష్,దీపక్,వికాస్,ఇస్మాయిల్, రాజు, సోను, వేదాంత్,వినోద్,దిలీప్,ఆకాష్,వరుణ్‌తో పాటు పెద్ద ఎత్తున మహిళలు,భక్తులు, యువకులు పాల్గొన్నారు.


## 22ఏభూ భారతి మహాదీక్షకు రాజేంద్రనగర్ నుంచి భారీ జనసమీకరణ..


**ప్రైవేటు భూములను 22ఏలో చేర్చి లాక్కునే కుట్రలకు కాంగ్రెస్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు..**

**భూ బాధితులకు అండగా భారతీయ జనతా పార్టీ పోరాటం..**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్05(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయం నుంచి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి,తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం మరియు మండల పరిధిలోని భూ బాధితులు,డివిజన్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో భారీ జనసమీకరణ నిర్వహించి హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగిన 22ఏ భూ భారతి భారతీయ జనతా పార్టీ మహాదీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు,మల్కాజిగిరి భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ మరియు పార్టీ ముఖ్య నాయకులు చేపట్టిన ఈ మహాదీక్ష కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు,భూ బాధితులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం పరిధిలోని బహదూర్‌గూడ భూ బాధితుల విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు,జరిగిన సంఘటనలు రైతులు మరియు భూ యజమానులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆవేదనకు అద్దం పడుతున్నాయని అన్నారు.మధ్యతరగతి కుటుంబాలు,పేదలు,రైతులకు చెందిన నిజమైన ప్రైవేటు






భూములను సెక్షన్ 22ఏ పరిధిలోకి చేర్చి వాటిని లాక్కోవడానికి కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతోందని ఆరోపించారు.ప్రజల కష్టార్జితమైన భూములను హరించేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ప్రజల భూములను లాక్కోవడానికి ప్రయత్నించిన ఏ ప్రభుత్వం లేదా ఏ పాలకుడూ చరిత్రలో ప్రజా వ్యతిరేకత నుంచి తప్పించుకోలేదని స్పష్టం చేశారు.గతంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ధరణి పేరుతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి చివరకు ప్రజల ఆగ్రహానికి గురై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుందని గుర్తు చేశారు.ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని విమర్శించారు.ప్రజల భూముల విషయంలో భయాందోళనలు సృష్టిస్తూ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి సామాన్యులు,పేదలు,మధ్యతరగతి కుటుంబాలు మరియు రైతుల ఆస్తులపై అనుమానాలు,ఆందోళనలు కలిగించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు.హైడ్రా,క్యూర్ మరియు 22ఏ వంటి చర్యల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలలో తీవ్ర భయాందోళనలు సృష్టిస్తోందని అన్నారు.నిజమైన భూ యజమానులకు న్యాయం చేయకుండా వారి భూములను నిషేధిత జాబితాలో ఉంచడం అన్యాయమని పేర్కొన్నారు.సెక్షన్ 22ఏ పరిధిలో ఉన్న భూములన్నింటినీ ప్రభుత్వం వెంటనే సమీక్షించాలని డిమాండ్ చేశారు.అర్హత కలిగిన ప్రతి ప్రైవేటు ఆస్తిని నిషేధిత జాబితా నుంచి తొలగించి నిజమైన యజమానులకు పూర్తి హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.భూ బాధితుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని,ప్రజల భూములను కాపాడే వరకు పార్టీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని భూ బాధితులకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ప్రజల ఆస్తి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని,కానీ ప్రభుత్వం ప్రజల ఆస్తులపైనే ఆంక్షలు విధించే విధంగా వ్యవహరించడం దురదృష్టకరమని విమర్శించారు.ప్రజల హక్కులను హరించే ఎటువంటి చర్యలనైనా భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని,భూ బాధితుల కోసం అవసరమైతే మరిన్ని ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ మహాదీక్ష కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన రాష్ట్రస్థాయి,జిల్లాస్థాయి నాయకులు,మండల నాయకులు,డివిజన్ ముఖ్య నాయకులు,పార్టీ కార్యకర్తలు,భూ బాధితులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి భారీ జనసమీకరణతో తరలివెళ్లిన భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు 22ఏ భూ బాధితుల సమస్యల పరిష్కారానికి తమ పూర్తి మద్దతును ప్రకటించారు.

## అక్షర శిల్పులకు ఆత్మీయ నీరాజనం సిద్దిక్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**టీచర్లను ఘనంగా సత్కరించిన డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్**

**శేరిలింగంపల్లి : సెప్టెంబర్ 5, (ప్రభాత ఉదయం)**




సిద్ధిక్ నగర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఆంజనేయులు సాగర్..

సమాజ నిర్మాణంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయులు సాగర్ పాఠశాలలోని ఉపాధ్యాయులందరిని ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలిచేది గురువులేనని కొనియాడారు. కేవలం విద్యాబుద్ధులే కాకుండా క్రమశిక్షణ నైతిక విలువలను నూరిపోస్తూ సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తున్నారని కొనియాడారు. భారత మాజీ రాష్ట్రపతి, గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మన సంస్కృతికి నిదర్శనమని గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి గురువులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాలమని, సిద్దిక్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, నాయకులు సురేష్ సాగర్, రామకృష్ణ, ఉపాధ్యాయులు కే. రవీందర్, రజిని, రంగనాథం, మాధవి, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

# ముంచుకొస్తున్న ఎల్ నినో కరువు చాయలు

**తలాపున నదులు పారుతున్నా సాగుకు అందని నీరు**
**కరెంటు కోతలతో ఎండుతున్న పంటలు.. రైతన్నకు తప్పని కన్నీళ్లు!**
**మూడు నెలలుగా వర్షాల జాడ లేదు.. ఇక మిగిలింది రెండు నెలలే!**
**ముందుంది గండం.. సాగు ప్రశ్నార్థకమే!**
**ప్రధానంగా వరి, పత్తి పంటలపై ప్రభావం**
**ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన**
**వానకాలం సాధారణ సాగు విస్తీర్ణం 4.09 లక్షల ఎకరాలు**
**ఇప్పటివరకు 3.28 లక్షల ఎకరాల్లో ఆయా పంటలు సాగు**

గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)

కృష్ణా.. తుంగభద్ర.. రెండు నదులు తలాపునే ప్రవహిస్తున్నా నడిగడ్డ రైతుకు మాత్రం సాగునీరు అందని దుస్థితి! నదులు పారుతున్నాయి.. ప్రాజెక్టులు ఉన్నాయి.. రిజర్వాయర్లు ఉన్నాయి.. కానీ రైతు పొలానికి మాత్రం నీరు చేరడం లేదు. ఇదేనా నడిగడ్డ దుస్థితి? అనే ప్రశ్నలు అన్నదాతల నుంచి వెల్లువెత్తుతున్నాయి.జోగులాంబ గద్వాల జిల్లాలో సాగు పరిస్థితులు రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి కృష్ణా, తుంగభద్ర నదులకు వరద నీరు వచ్చిన లిఫ్టింగ్(ఎత్తిపోతల పథకాలు) చేసుకునేందుకు అవకాశం పోలేదు. కండ్ల ముందు నీరు పారుతున్న కన్నీటి చుక్కలే మిగిలిపోతున్నాయి. మరోవైపు వర్షాలు లేక నెట్టెంపాడు, ర్యాలంపాడు రిజర్వాయర్ లు, కుడి కాలువ ల మీద ఆదారపడి సాగు చేసిన రైతాంగానికి అందుబాటులో ఉన్న నీరు, విద్యుత్ రైతుల అవసరాలకు సరిపోని పరిస్థితి కనిపిస్తోంది.

**నదులు పారుతున్నా.. పొలాలు ఎండుతున్నాయి**

కృష్ణానదిపై నిర్మించిన జూరాల ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉన్నా వ్యవసాయానికి నీరందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీటిని రిజర్వాయర్లలో నిల్వ చేసుకోవాల్సిన సమయంలో నీటి నిల్వ సామర్థ్యం, లీకేజీలు వంటి సమస్యలు కూడా అడ్డంకిగా మారుతున్నాయని రైతులు చెబుతున్నారు.

ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం తగ్గింది. ఒక పక్క రిజర్వాయర్ ల ద్వారా సాగుకు నీరందక మరోపక్క విద్యుత్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అరకొర విద్యుత్ సరఫరాతో బోర్లు పనిచేయక పంటలు ఎండిపోతున్నాయని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. కరెంటు కోసం అన్నదాతలు రోడెక్కి ఆందోళనలు చేస్తున్నారు. పంట పెట్టుబడి పెట్టిన రైతుకు ఇప్పుడు పంట చేతికొస్తుందా? లేదా కళ్లముందే ఎండిపోతుందా? అన్న ఆందోళన మొదలైంది.



ఎండిపోతున్న మొక్క జొన్న పంటలు



**ఇక మిగిలింది.. రెండు నెలలే!**

వర్షాకాలంలో కీలకమైన సమయం వేగంగా ముగుస్తోంది. మరోవైపు వర్షాల జాడ కనిపించకపోవడంతో రైతుల్లో ఆందోళన పెరుగుతోంది. వర్షాలు రాకపోతే నీరు ఎక్కడి నుంచి? నీరు లేకపోతే సాగు ఎలా? కరెంటు కోతలతో పంటలు ఎలా బతకాలి? ఇవి ఇప్పుడు నడిగడ్డ రైతాంగం మదిలో మెలుగుతున్న ప్రశ్నలు. గత పదేళ్లలో ఎన్నడూ లేనంతగా కరువు పరిస్థితులను చూస్తున్నామని అన్నదాతలు వాపోతున్నారు. ఒకవైపు నీటి కొరత.. మరోవైపు విద్యుత్ సమస్య.. ఇంకోవైపు వర్షాలపై అనిశ్చితి.. ఇలా మూడు వైపులా రైతును కష్టాలు చుట్టుముడుతున్నాయి.



**ముందు ముందు మరింత గడ్డు పరిస్థితులేనా?**

ఇప్పటికైనా సాగునీటి లభ్యతపై స్పష్టమైన కార్యాచరణ, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై సమగ్ర ప్రణాళిక, సాగుకు నిరంతర విద్యుత్ సరఫరా, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోతే రానున్న రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉంది. కృష్ణా.. తుంగభద్ర నదులు నడిగడ్డ గుండెను తాకుతూ ప్రవహిస్తున్నా.. రైతు పొలానికి నీరు అందకపోతే ఆ నదుల ప్రయోజనం ఏమిటి? ఇది కేవలం వర్షాభావ సమస్య కాదు.. రైతు భవిష్యత్తును నిర్ణయించే కీలక సమయం!

**ఎండుతున్న పంటలు**

సాధారణంగా వర్షాకాలంలో మొదటి రెండు నెలలు జూన్, జులైలోనే పంటలు సాగు పూర్తి చేయాలి. ఈసారి మూడో నెల వరకు సాగింది. ఇప్పటికీ పూర్తవలేదు. ఆగస్టులో వర్షాలు కురవకపోవడంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో ఇప్పటికే నీరందకా, వర్షాలపై ఆదారపడిన వివిధ పంటలు ఎండిపోయాయి.

ఎల్ నినో పరిస్థితుల కారణంగా పత్తి పంటలు మొక్కజొన్న తదితర పంటలు వాడిపోతున్నాయి. సెప్టెంబరులో వర్షాలు కురిసినా పంటల్లో ఎదుగుదల లోపిస్తుందని.. వరి సాగు తొలగించి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచిస్తున్నారు.

**తక్కువ వర్షపాతం నమోదు**

జిల్లాలో లోటు వర్షపాతం నమోదు అయ్యింది. వానకాలం ప్రారంభ సమయంలో ఒకట్రెండు భారీ వర్షాలు మినహా చెప్పుకోదగిన వానలు కురువకపోవడం గమనార్హం. జూలై నెలలో కేవలం రెండు రోజులు మాత్రమే వర్షాలు కురిశాయి. జూన్ మాసంలో జిల్లాలోని 13 మండలాల్లో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. జూన్ , జూలై నెలలో అడపాదడపా కురిసిన వర్షాలకు రైతులు విత్తనాలను నాటారు. తదనంతరం ఆగస్టు చివరి వారం నుంచి వాన జాడ లేకుండా పోయింది. వర్షాభావ పరిస్థితులతో జిల్లాలోని 13 మండలాల్లో అధిక లోటు వర్షపాతం నమోదైంది.

**ఎదగలేని పంటలు...**

ఈ వానకాలం సీజన్‌లో ఆయా పంటల సాధారణ సాగు విస్తీర్ణం 4.09లక్షల ఎకరాలుకాగా, ఇప్పటివరకు జిల్లాలో 3.28 లక్షల ఎకరాల్లో ఆయా పంటలను జిల్లా రైతాంగం సాగు చేసింది. అత్యధికంగా 1.72 లక్షలకుపైగా ఎకరాల్లో పత్తి పంటను సాగు చేయగా, 27వేల ఎకరాల్లో కందులు, 78 వేల ఎకరాల్లో వరి, 30 వేల ఎకరాల్లో మిరుప పంటలను సాగు చేశారు. జిల్లాలో అత్యధికంగా సాగైన పత్తి పంట పరిస్థితి అయోమయం నెలకొన్నది. పత్తి విత్తనాలను నాటిన దాదాపు రెండు నెలలు కావొస్తున్న మొలకెత్తడం తప్ప ఎదుగుదల మాత్రం లేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు వాన దేవుడికి మొక్కులు మొక్కుతూ, మరోవైపు మొలకెత్తిన పంటను బతికించుకునేందుకు రైతులు కష్టాలు పడినప్పటికీ పంటల ఎదుగుదల మాత్రం ఆందోళన కలిగిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.మరోవైపు జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో జిల్లా రైతాంగం ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా జిల్లా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. పత్తి, వరి పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలైన కందులు, మినుములు, పెసలు తదితర పంటలను సాగు చేసేలా చర్యలు చేపట్టారు.



## ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)

ధరూర్ మండలం జాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని టీచర్స్ డే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి హెచ్‌ఎం పరుమాల రేవతి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి జీవిత విశేషాలు, ఆయన విద్యారంగానికి చేసిన సేవలను వివరిస్తూ ప్రసంగాలు, సందేశాలు అందించారు.

## ఆగమనం... అదుర్స్....!

**గద్వాల్ లో గణేష్ మహారాజ్ ల ఆగమనం షురూ**

**పెద్ద ఎత్తున బ్యాండ్ మేళాలు**

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)



గద్వాల పట్టణంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ మహారాజ్ ల ఆగమనం అంగరంగా మొదలైంది. కనీ విని ఎరుగని రీతిలో నూతన పద్ధతులతో భారీ స్థాయిలో బాణాసంచా టపాసుల మోత ఓవైపు బ్యాండ్ మేళాలు మరోవైపు నిమజ్జన వేడుకలు మించి భారీ ఎత్తున వినాయకుడికి స్వాగతం కార్యక్రమాలు ఏర్పాటు చేయడం పట్ల పట్టణ ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు.

## బియ్యపు గింజలపై గోవిందా గోపాల నామస్మరణ

**సంతాన గోపాలస్వామి కల్యాణోత్సవంలో భక్తుల విశేష ఆధ్యాత్మిక కార్యక్రమం**

గద్వాల, సెప్టెంబర్ 5(ప్రభాత ఉదయం)





జోగులాంబ గద్వాల జిల్లా రేపల్లె గ్రామంలో కొలువైన శ్రీ సంతాన గోపాలస్వామి వారి కల్యాణోత్సవాలను ప్రతి సంవత్సరం ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు వేణు స్వామి తెలిపారు. కల్యాణోత్సవంలో భాగంగా కల్యాణం, రథోత్సవం తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కల్యాణ అక్షితల కోసం 42 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పదివేల బియ్యపు గింజలపై "గోవిందా... గోపాల" నామస్మరణను రాయడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు తల్లి శకుంతల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.శనివారం రాత్రి 11 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు, అనంతరం ఆదివారం రథోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరగనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం భక్తులచే నామస్మరణతో సిద్ధం చేసిన ఈ అక్షితలను స్వామివారి కల్యాణోత్సవంలో వినియోగిస్తున్నట్లు శకుంతల లక్ష్మీనారాయణ తెలిపారు.బియ్యపు గింజలపై నామస్మరణ చేసిన అక్షితలను భాజా భజంత్రీలు, మంగళవాయిద్యాల నడుమ గ్రామ ప్రజలు ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లారు. భక్తుల గోవింద నామస్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో, సకాలంలో పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని అర్చకులు ఆకాంక్షించారు.ఈ ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు, హరినాథ్ రెడ్డి దంపతులు, శేషయ్య, వెంకటేష్ స్వామి, గ్రామ సర్పంచ్ రంగస్వామి, మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి, కృష్ణారెడ్డి, భజన భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.గోవిందా... గోపాల...! శ్రీ సంతాన గోపాలస్వామి వారి అనుగ్రహం సర్వజనులపై ఉండాలని భక్తులు ప్రార్థించారు.





## డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ స్కూల్ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**గోకుల్ ప్లాట్స్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం: 'జ్ఞానానికి మూలం ప్రశ్నించే తత్వమే' డా. నూకారపు శ్రీనివాస్**

శేరిలింగంపల్లి : సెప్టెంబర్ 5,(ప్రభాత ఉదయం)

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని, నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించడమే నిజమైన విద్య అని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. నూకారపు శ్రీనివాస్ అన్నారు. వెంకట్రామణ కాలనీ, గోకుల్ ప్లాట్స్ లోని 'డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ' ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఎంతటి ఉన్నత స్థాయికి ఎదిగినా సొంత మూలాలను, వృత్తిని విస్మరించకూడదని ఆయన జీవితం మనకు నేర్పుతుందని గుర్తుచేశారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఉపాధ్యాయులు సైతం నిరంతర విద్యార్థులుగా ఉంటూ నూతన విషయాలను నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల తర్వాత స్థానం ఉపాధ్యాయులదేనని సమాజాన్ని, గురువులను గౌరవించే సంస్కృతిని పిల్లల్లో పెంపొందించాలని సూచించారు. విద్యార్థులు ఎక్కడి నుంచి వచ్చారనేది ముఖ్యం కాదని, ఎక్కడికి వెళ్లాలనే లక్ష్యమే ప్రధానమని స్పష్టం చేశారు. ఐఏఎస్, డాక్టర్, ఇంజనీర్ వంటి ఉన్నత ఆశయాలను ఎంచుకుని, సాధించే వరకు నిరంతరం శ్రమించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ వేడుకల్లో సొసైటీ వ్యవస్థాపకురాలు చావా అరుణ, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 22-ఏ నిషేధిత భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

**ఇంద్రాపార్క్ వద్ద బీజేపీ మహా దీక్షకు కూకట్‌పల్లి నుంచి భారీగా తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు**

**రైతుల భూములపై అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం: వడ్డేపల్లి రాజేశ్వరరావు**

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)



22-ఏ నిషేధిత భూముల జాబితా నుంచి రైతులు, సామాన్య ప్రజలకు చెందిన భూములను తొలగించి వారికి న్యాయం చేయాలని, భూ భారతి పోర్టల్‌లో నెలకొన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీజేపీ ఆధ్వర్యంలో ఇంద్రాపార్క్ వద్ద నిర్వహించిన మహా దీక్షకు కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు బైక్‌లు, కార్లతో భారీ ర్యాలీగా ఇంద్రాపార్క్‌కు చేరుకుని మహా దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. రైతులు, సామాన్యుల భూ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. 22-ఏ నిషేధిత భూముల జాబితాలో రైతులు, సామాన్యులకు చెందిన భూములు ఉండటంతో వారు ఏళ్ల తరబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు హక్కులు ఉన్నప్పటికీ భూములను విక్రయించుకోలేక, రిజిస్ట్రేషన్లు చేసుకోలేక అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని తెలిపారు. రైతుల భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించి, వారికి సంపూర్ణ హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని వారు పేర్కొన్నారు. అలాగే భూ భారతి పోర్టల్‌లో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను తక్షణమే పరిష్కరించి, భూ సంబంధిత సేవలను రైతులకు సులభంగా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితిని తొలగించి, పారదర్శకంగా, వేగంగా పరిష్కారం చూపాలని కోరారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. "రైతులు, సామాన్యుల భూముల విషయంలో ఎలాంటి అన్యాయం జరిగినా బీజేపీ చూస్తూ ఊరుకోదు. రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాడుతుంది. 22-ఏ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని స్పష్టం చేశారు.ఈ మహా దీక్షలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళా నాయకులు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.





## గద్వాల మండలంలో ఆధార్ కేంద్రాలను తనిఖీ చేసిన ఇడిఎం శివ

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5(ప్రభాత ఉదయం)

పత్రికల్లో ప్రచురితమైన ఆధార్ కేంద్రాల్లో అదనపు రుసుముల వసూలు ఆరోపణల నేపథ్యంలో, ఇ-డిస్ట్రిక్ట్ మేనేజర్ శివ శుక్రవారం గద్వాల మండలంలోని 5 ఆధార్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన కేంద్రాలకు వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, నిర్ణీత రుసుము కంటే అదనంగా ఎవరైనా డబ్బులు వసూలు చేస్తున్నారా అనే విషయాన్ని ఆరా తీశారు. తనిఖీ సమయంలో ఎవరూ అదనపు మొత్తాన్ని చెల్లించినట్లు ఫిర్యాదు చేయలేదని, సెంటర్లలో అందుతున్న సేవలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు.ఈ సందర్భంగా ఇడిఎం శివ మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అదనంగా ఎవరైనా డబ్బులు వసూలు చేసినట్లు ఆధారాలతో ఫిర్యాదు అందితే, సంబంధిత ఆధార్ కేంద్రంపై తీవ్ర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎవరూ మధ్యవర్తులను నమ్మకుండా, నేరుగా ఆధార్ కేంద్రాలను సందర్శించి తమ ఆధార్ సేవలను పొందాలని సూచించారు. ఒకవేళ నిర్ణీత రుసుము కంటే అధికంగా డబ్బులు వసూలు చేసినట్లయితే, వెంటనే ఖ×ణూ× ఉచిత హెల్ప్‌లైన్ నంబర్ 1947 కు ఫిర్యాదు చేయాలని కోరారు.

## అంజయ్య నగర్ డివిజన్‌లో స్ట్రీట్ లైట్ల సమస్య పరిష్కరించాలి: డిప్యూటీ కమిషనర్‌కు వినతి

శేరిలింగంపల్లి : సెప్టెంబరు 5, (ప్రభాత ఉదయం)

అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వెంటనే స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ డిమాండ్ చేశారు. డివిజన్ నాయకులతో కలిసి ఆయన సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణను వారి కార్యాలయంలో కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ అంజయ్య నగర్, సిద్దిక్ నగర్, రాజీవ్ నగర్, బంజారా నగర్, గుల్షన్ నగర్ తదితర కాలనీల్లో స్ట్రీట్ లైట్ల సమస్య తీవ్రంగా ఉ ందన్నారు. గతంలో చేసిన ఫిర్యాదుల మేరకు





మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం అందిస్తున్న అంజయ్య నగర్ డివిజన్ నాయకులు..

కొన్ని చోట్ల లైట్లు అమర్చడంతో ఉపశమనం లభించినప్పటికీ, ఇప్పటికీ అనేక ప్రాంతాలు రాత్రి వేళల్లో చీకట్లోనే మగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చీకటిని ఆసరాగా చేసుకుని అసాంఘిక కార్యకలాపాలు పెరిగే ప్రమాదం ఉందని రాత్రి వేళల్లో మహిళలు, వృద్ధులు బయటకు రావాలంటే తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రజా భద్రతను దృష్టిలో ఉ ంచుకుని లైట్లు లేని ప్రదేశాల్లో వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. వినతిపత్రంపై డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించి మిగిలిన అన్ని వీధుల్లో వీధిదీపాల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, రాము యాదవ్, రాజేందర్ రెడ్డి, భీముడు, సంతోష్, రామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# "శాస్త్రీయ నిబద్ధత, ఖచ్చితత్వం, నిష్పాక్షికతతో విధులు నిర్వహించాలి": అభిలాష బిస్త్

### టి జి ఎఫ్ ఎస్ ఎల్ నూతన సైంటిఫిక్ అధికారులకు ఫౌండేషనల్ శిక్షణ పూర్తి

**హైదరాబాద్, 05 సెప్టెంబర్(ప్రభాత ఉదయం)**







తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ లో నూతనంగా నియమితులైన 53 మంది సైంటిఫిక్ అధికారులకు తెలంగాణ పోలీస్ అకాడమీ , హైదరాబాద్‌లో ఆగస్టు 18నుండి సెప్టెంబర్ 5 వరకు నిర్వహించిన రెండు వారాల రెసిడెన్షియల్ ఫౌండేషనల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ విజయవంతంగా ముగిసింది. శిక్షణ ముగింపు కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ అభిలాష బిస్త్, ముఖ్య అతిథిగా పాల్గొని నూతన సైంటిఫిక్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఫోరెన్సిక్ సైన్స్ నేర దర్యాప్తులో అత్యంత కీలకమైన భాగమని, సైంటిఫిక్ అధికారులు తమ విధులను అత్యంత బాధ్యతాయుతంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని సూచించారు. ఫోరెన్సిక్ ఆధారాలను శాస్త్రీయ ప్రమాణాలతో పరిశీలించి, ఖచ్చితత్వంతో పనిచేయడం ద్వారా న్యాయ వ్యవస్థకు విశ్వసనీయమైన సేవలు అందించాలని అన్నారు. "ఫోరెన్సిక్ సైన్స్‌లో శాస్త్రీయ నిబద్ధత, ఖచ్చితత్వం, నిష్పాక్షికత , వృత్తిపరమైన నైతికతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలి" అని డైరెక్టర్ అభిలాష బిస్త్, సూచించారు. దర్యాప్తు అధికారులు, ఇతర సంబంధిత విభాగాలతో సమన్వయంతో పనిచేస్తూ, శాస్త్రీయ ఆధారాల ద్వారా నేర దర్యాప్తును బలోపేతం చేసి, న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడం ద్వారా టీ జి ఎఫ్ ఎస్ ఎల్ లో నూతన సైంటిఫిక్ మానవ వనరులు మరింత బలోపేతం కావడంతో పాటు, రాష్ట్రంలో ఫోరెన్సిక్ సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది. ఈ సందర్భంగా ట్రైనీ అధికారులు గురు పూజోత్సవం ను పురస్కరించుకొని గురువులు డైరెక్టర్ , డిప్యూటీ డైరెక్టర్లు లను సన్మానించారు. అనంతరం ట్రైనీ అధికారుల కు డైరెక్టర్ అభిలాష బిస్త్ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ అభిలాష బిస్త్ , డిప్యూటీ డైరెక్టర్లు మురళీధర్ ఐపీఎస్, వెంకటేశ్వర్లు, కె అర్ కె ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టర్ కే ధనజ, వేమా శ్రీనివాసరెడ్డి,యార్లగడ్డ రాంబాబు,నరహరి, డి ఎస్ పి లు సతీష్, అమృతా రెడ్డి,రామారావు, తోట శ్రీనివాసులు, జగదీష్ ఇతర ఫ్యాకల్టీ సభ్యులు , అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్ద చింతరేవులలో ఉడిపి పాలిమర్ పీఠాధిపతులచే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.. ప్రత్యేక పూజలు...

### భగవాన్ శ్రీకృష్ణునికి,తులసి మాతలకు ప్రతి భక్తునితో పాల,జల,బిల్వ అభిషేక పూజలు....

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**







జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలో వెలిసిన 15వ శతాబ్దం నాటి శ్రీ ఆంజనేయస్వామి ఆలయం ప్రాంగణంలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయస్వామి అన్నప్రసాద సత్రంలో ఉడిపి పాలిమార్ పీఠాధిపతుల సమక్షంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రత్యేక వేడుకలను కనుల పండుగగా శుక్రవారం రాత్రి శనివారం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు. పీఠాధిపతులు శ్రీ 1008 శ్రీ విద్యాదిశ తీర్థ శ్రీపాదులు వారు శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రత్యేకత ను స్వామి వారి లీలలను వివరించారు. మహిళా భక్తులచే సత్రంలో మినీ బృందావనం ఏర్పాటు చేసి స్వామివారి పుట్టుక నుండి గోకులంలో జరిగిన విశేషలీలలను సందర్భాలను తెలిపారు. కర్ణాటక, ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులచే స్వయంగా బాల శ్రీకృష్ణ స్వామివారికి శుద్ధ జలం, ఆవు పాలు, బిల్వపత్రాలతో అభిషేకాలు వేద మంత్ర చరణల మధ్య నిర్వహించారు. అనంతరం గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తులసి కోట వద్ద చంద్రుని అనుగ్రహ నిమిత్తం ఆవు పాలు, బిల్వపత్రాలతో వచ్చిన ప్రతి భక్తునితో అభిషేక పూజలు వేద గోష్టితో నిర్వహించారు. బ్రహ్మ ముహూర్తంలో మూల రామునికి నిత్య పూజలతో పాటు, ఆలయంలో హనుమంతునికి పంచామృతం విశేష సుగంధ ద్రవ్యాలతో అభిషేక పూజలు జరిపారు. మహిళలు, భక్తులచే శ్రీ కృష్ణ స్వామి కీర్తిస్తూ పాటలు, కీర్తనలు చేశారు. కృష్ణ నది స్నానం అనంతరం సత్రంలో స్వామివారికి పల్లకి సేవ, సుదర్శన చక్రం మండలం పూజ మేల తాళాల మధ్య నిర్వహించారు. ఉట్లో ఉత్సవం భక్తులు భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులు ఉట్ల ప్రసాదాన్ని స్వీకరించారు. పీఠాధిపతుల ఆశీర్వాదం తీర్థప్రసాదాలు అందజేశారు. పాల్గొన్న భక్తులందరికీ పెద్ద చింతరేవుల అన్నప్రసాద ట్రస్ట్ వారిచే అన్న ప్రసాద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆద్య వామనాచారి, ఆద్య కిష్టాచారి, ఆద్య మద్వాచారి, దేవాలయ చైర్మన్ గిరి రావు, మీద ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి కృషి

- మౌలిక వసతులు, టీచర్ల కొరత లేకుండా చర్యలు.
- స్ఫూర్తి తరగతులతో వంద శాతం ఉత్తీర్ణతకు అవకాశం.
- హెల్త్ కార్డులతో విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత.
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.
- ఉపాధ్యాయ దినోత్సవంలో జిల్లా స్థాయి ఉత్తమ గురువులకు ఘన సన్మానం.

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**






విద్యాపరంగా వెనుకబడ్డ జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఇతర అతిధులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రసంగించారు. ప్రపంచంలో ప్రస్తుతం అనేక రంగాల్లో ఎంతో వేగవంతంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయని, ఉపాధ్యాయులు కూడా సాంకేతికతను వినియోగించి విద్యార్థులకు అత్యుత్తమ బోధన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇదివరకు ఫిన్లాండ్ దేశంలో విద్యా వ్యవస్థ అధ్యయనానికి జిల్లా కలెక్టర్ తో పాటు కొంత మంది ఉపాధ్యాయులు అక్కడ పర్యటించడం జరిగిందని గుర్తు చేశారు. స్ఫూర్తి కార్యక్రమంతో జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే కాక మెరుగైన మార్కులు పొందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించడమే గాక టీచర్ల కొరత లేకుండా తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్స్ నివారించడానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి వెనుకబడ్డ ప్రాంతాల్లో గతంలో సాగునీటి వసతులు లేక చాలా కుటుంబాలు ఉపాధి కోసం వలసలు వెళ్లే వారని, ప్రస్తుతం అక్కడ వ్యవసాయం అభివృద్ధి చెందుతున్నప్పటికీ కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను పనికి పంపించడం తగదని, విద్య తోనే ఉన్నత రంగాల్లో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని సూచించారు. జిల్లాలోని మారుమూల గ్రామాల్లో కూడా విద్యార్థులకు బోధించేందుకు చాలామంది ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేస్తున్నారని ప్రశంసించారు. జిల్లాలో నర్సింగ్, మెడికల్ కాలేజీలు ప్రారంభం అయ్యాయని, భవిష్యత్తులో అనేక ఉన్నత విద్యాసంస్థలను కూడా నెలకొల్పి జిల్లాను విద్యారంగంలో శిఖర స్థాయిలో నిలబెట్టేందుకు తన వంతుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. విద్వత్ గద్వాల ఖ్యాతి నిలబెట్టేందుకు ఉపాధ్యాయులందరూ తోడ్పాటు అందించాలని కోరుతూ ప్రతి గురువుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువులో రాణించాలంటే ఆరోగ్యం ఎంతో ప్రధానమని పేర్కొంటూ రెసిడెన్షియల్, కేజీబీవీ, హై స్కూల్, వసతి గృహాల్లో చదువుకునే జిల్లాలోని సుమారు 40,000 మంది విద్యార్థులకు హెల్త్ కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్డులతో వివిధ పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు అవసరమైన చికిత్సను అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులను చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. మెరుగైన విద్యా బోధనకు ఎఫ్ఎల్ఎన్ ఎక్స్ ఎల్ వంటి కార్యక్రమాలు దోహదపడతాయని, ఏఐ వంటి సాంకేతికతను కూడా ఉపయోగించి బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లాలో ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో 125 మంది విద్యావలంటీర్లను నియమించామన్నారు. మరుగుదొడ్లు, ప్రహరీలు, ఇతర మరమ్మత్తుల పనులతో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. స్ఫూర్తి పేరుతో జిల్లాలోని ఎస్ఎస్ సి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యారంగానికి సంబంధించి అన్ని అంశాల్లో మెరుగైన పనితీరు కనబరిచి ప్రభుత్వం నిర్దేశించిన వివిధ పారామీటర్స్ లో చెప్పుకోదగ్గ ప్రగతి సాధిస్తే జిల్లా విద్యారంగంలో టాప్ టెన్ స్థానంలో ఉంటుందన్నారు. ఆ దిశగా ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని చేసి విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం ప్రీ ప్రైమరీ తరగతులను కూడా ప్రవేశపెట్టడంతో ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు చదువుపరంగా దృఢమైన పునాదులు వేయడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు వినయంతో కూడిన విద్యను, నైతిక విలువలను బోధించాలన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి గురువును గౌరవించుకునే ప్రత్యేక రోజని అభివర్ణించారు. పాఠశాలల్లో కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు అక్కడ విధులు నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర వాల్మీకి బోయ కార్పోరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప మాట్లాడుతూ వెనుకబడ్డ గట్టు మండలంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున రిజర్వాయర్లను నిర్మించుకోవడంతో రైతులకు సాగునీటికి ఇబ్బంది లేదని, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ఆస్కారం ఏర్పడిందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రధాన పాత్ర పోషిస్తారని, చదువుతోనే ప్రగతి సాధించవచ్చని ప్రతి ఒక్కరూ తెలుసుకుంటే మెరుగైన సమాజ నిర్మాణానికి కృషి చేసినట్లు అవుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఇతర అతిథిలతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలభవన్ విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్ఫూర్తి కార్యక్రమానికి సంబంధించిన లోగోను, పోస్టర్లను అతిథులు ఆవిష్కరించారు. అలాగే హెల్త్ కార్డులను విడుదల చేసి పలువురు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, డిఈవో విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, ఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు, నేతలు, పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**







1000 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా శనివారం గద్వాలలో బోధనా రుసుములు, ఉపకార వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ బాసు హన్మంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, మాజీ జెడ్పీటిసిలు పద్మావెంకటేశ్వర్ రెడ్డి, బాసు శ్యామల, నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, జి.రాఘవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుద్యోగులకు నేటి వరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. ల యూత్ డిక్లరేషన్' పేరిట యువతకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదానినీ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో నెరవేర్చకుండా మోసం చేసిందని వారు ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మెగా నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్ వంటి అనేక హామీలు, ప్రకటనలు చేసి నిరుద్యోగ యువతను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిరుద్యోగ యువతను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని అన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది యువత ఆశలను ప్రభుత్వం నీరుగారుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తొమ్మిది ఏళ్లలో ఇరవై వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఇచ్చి పిల్లలను ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, ఫార్మసీ, లా తదితర కోర్సుల్లో చదివించింది అని. కానీ ఈ రేవంత్ రెడ్డి మాటలే ఎక్కువ, చర్యలు తక్కువ అని ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలే కావడం లేదు అని మండిపడారు. జీవో 97 తీసుకొచ్చి పాలిటెక్నిక్ విద్యార్థులను రోడ్లపైకి తీసుకొచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలిటెక్నిక్ కాలేజీలకు చెందిన ఆస్తుల కోసం ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొన్నారు. పరిపాలన చేతగాక, పాలనను గాలికొదిలేశారని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, నాయకులు కోటేష్, చక్రధర్ రెడ్డి, గంజిపేట రాజు, భరత్ సింహారెడ్డి, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# ఐసీఏఆర్-సీఆర్డీఏలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**హైదరాబాద్, సెప్టెంబర్ 5(ప్రభాత ఉదయం)**

ఐసీఏఆర్-సీఆర్డీఏలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ఐసీఏఆర్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (విద్యాశాఖ) మరియు ఝాన్సీలోని రాణి లక్ష్మీ బాయి సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ మాజీ ,వ్యవస్థాపక వైస్ ఛాన్సలర్ అయిన పద్మశ్రీ డాక్టర్ అరవింద్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. హైదరాబాద్ లోని ఐసీఏఆర్ సంస్థల డైరెక్టర్లు, నోడల్ అధికారులు, డిసిప్లిన్ కోఆర్డినేటర్లు, ఐఏఆర్ఐ హైదరాబాద్ హబ్ అధ్యాపకులు , విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. వందేమాతరం, సరస్వతీ వందన, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రియా గురవ్ కార్యక్రమాన్ని పరిచయం చేసి, సభా కార్యకలాపాలను నిర్వహించారు. ఐఏఆర్ ఐ హైదరాబాద్ హబ్ అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. శ్రీనివాస్ అతిథులకు, అధ్యాపకులకు విద్యార్థులకు స్వాగతం పలికారు. ఐ సి ఏ ఆర్-క్రీడా డైరెక్టర్ డాక్టర్ వి.కె. సింగ్ కూడా పాల్గొన్నవారికి స్వాగతం పలికి, హబ్ విద్యా కార్యక్రమానికి అధ్యాపకులు చేసిన కృషిని అభినందించారు. విద్యార్థుల విద్య, వ్యక్తిత్వ వికాసానికి ఉపాధ్యాయులు అందించిన సహకారం గురించి వారి ప్రతినిధులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఐసిఏఆర్ సంస్థల డైరెక్టర్లు , నోడల్ అధికారులు ఉపాధ్యాయ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర గురించి మాట్లాడి, విద్యార్థులకు తమ ఆశీస్సులు మరియు సందేశాలను అందించారు. ఐసిఏఆర్-సిఆర్డిఎ డైరెక్టర్ డాక్టర్ వి.కె. సింగ్, ఐఎఆర్ హైదరాబాద్ విద్యాసంబంధ , ఇతర కార్యకలాపాలు, విద్యార్థుల విజయాలతో సహా ఒక అవలోకనాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా.. హబ్ విద్యా కార్యక్రమానికి విలువైన సేవలు అందించినందుకు గుర్తింపుగా, ముఖ్య అతిథి ఐఏఆర్ ఐ హైదరాబాద్ హబ్ యొక్క పదవీ విరమణ పొందిన అధ్యాపక సభ్యులను సత్కరించారు. ముఖ్య అతిథి పద్మశ్రీ డాక్టర్ అరవింద్ కుమార్ వేగంగా మారుతున్న ప్రపంచంలో బోధనా వృత్తిని పరిరక్షించడం , పరివర్తన చెందించడం అనే అంశంపై ఉపాధ్యాయ దినోత్సవ ఉపన్యాసం ఇచ్చారు. ఆయన సాధారణంగా విద్య, ప్రత్యేకంగా వ్యవసాయ విద్య పరిణామక్రమాన్ని మరియు ఎప్పటికప్పుడు విద్యా వ్యవస్థలో వచ్చిన సంస్కరణలను వివరించారు. మారుతున్న ప్రపంచంలో విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను ఆయన వివరించారు. అలాగే, సమాజ, దేశ నిర్మాణానికి దోహదపడగల సర్వతోముఖాభివృద్ధి గల విద్యార్థులను తయారు చేయడంలో, ఈ డిజిటల్ యుగంలో కూడా మంచి ఉపాధ్యాయుల పాత్రను ఆయన నొక్కి చెప్పారు. ఉపాధ్యాయుడిగా, వార్డెన్గా, నిర్వాహకుడిగా విద్యార్థులతో తన అనుభవాలను ఆయన పంచుకున్నారు. వ్యవసాయ శాస్త్ర క్రమశిక్షణ సమన్వయకర్త డాక్టర్ వి. మారుతి వందన సమర్పణ, అనంతరం జాతీయ గీతాలాపనతో వేడుకలు ముగిశాయి.

# దుర్గం చెరువులోకి మురుగునీరు చేరకుండా శాశ్వత పరిష్కారం

### ఉన్నతాధికారుల సంయుక్త తనిఖీ -- కార్యాచరణ ప్రణాళిక సిద్ధం

**హైదరాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**




దుర్గం చెరువులోకి మురుగునీరు చేరకుండా పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు శాశ్వత పరిష్కారం అమలు చేయాలని జలమండలి, సీఎంసీ ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా శనివారం జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, జలమండలి సైబరాబాద్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మండలా సంతోష్ తదితర ఉన్నతాధికారులు దుర్గం చెరువును సంయుక్తంగా తనిఖీ చేశారు. చెరువులోకి నీరు చేరుతున్న అన్ని మార్గాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రధానంగా మాదాపూర్ ఐ అండ్ డి నాలా, సైలెంట్ వ్యాలీ ఐ అండ్ డి నాలా, విఠల్ రావు నగర్ బాక్స్ నాలా, టీజీఐఐసీ లేఅవుట్ వైపు నుంచి వచ్చే మార్గం ద్వారా చెరువులోకి ప్రవాహం చేరుతున్నట్లు గుర్తించారు. ఆయా ఇన్‌లెట్ల వద్ద మురుగునీటి ప్రవాహ పరిస్థితిని పరిశీలించి, నివారణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. దుర్గం చెరువు వద్ద ప్రస్తుతం ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రం పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నప్పటికీ, పరిసర ప్రాంతాల్లో నివాసాలు, జనాభా వేగంగా పెరగడంతో మురుగునీటి ఉత్పత్తి గణనీయంగా పెరిగినట్లు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా వర్షాకాలంలో వర్షపు నీటితో పాటు అదనపు మురుగునీరు చెరువులోకి చేరుతున్న పరిస్థితిని పరిశీలించారు. ఈ నేపథ్యంలో చెరువు పరిసర ప్రాంతాల భౌగోళిక స్వరూపం (ꠀశీజూశీస్త్రతీఋజూష్త్రవ) , నీటి ప్రవాహ విధానం (ꠀఎంతీశీశ్రీశీస్త్రవ) తదితర అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, మురుగునీరు చెరువులోకి కలవకుండా నిరోధించేందుకు శాశ్వత కార్యాచరణ ప్రణాళిక (గ్రాశ్రీఋఅ శీట ాూష్‌అశీఅ) రూపొందించాలని నిర్ణయించారు. గుర్తించిన నాలుగు ప్రధాన ఇన్‌లెట్ల వద్ద అవసరమైన మురుగునీటి మళ్లింపు, శుద్ధి, ఇతర సాంకేతిక చర్యలను చేపట్టేందుకు అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లనున్నారు. దుర్గం చెరువు సహజ సౌందర్యం, పర్యావరణ సమతుల్యత, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా మురుగునీటి ప్రవాహాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు శాశ్వత పరిష్కారాన్ని అమలు చేయాలని అధికారులను జేఎండీ మయాంక్ మిట్టల్ ఆదేశించారు. సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేసి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ తనిఖీలో ఎస్‌టీపీ డివిజన్ చీఫ్ జనరల్ మేనేజర్ పద్మజ, ఓ అండ్ ఎం ఆపరేషన్స్ డైరెక్టర్ నారాయణ, ఓ అండ్ ఎం జనరల్ మేనేజర్ హరిశంకర్, మాదాపూర్ డిప్యూటీ కమిషనర్, సంబంధిత డీజీఎంలు, మేనేజర్లు, ఎస్‌టీపీ, ఓ అండ్ ఎం విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ పథకాలు, వ్యాక్సినేషన్‌లో 100% లక్ష్య సాధన సాధించాలి

### జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి. వెంకటనారాయణ

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5 (ప్రభాత ఉదయం)**



జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో శనివారం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి. వెంకటనారాయణ అధ్యక్షతన మండల పశువైద్యాధికారులు, పారావెట్ సిబ్బందితో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. వెంకటనారాయణ మాట్లాడుతూ... పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న ఇన్ఫ్రాస్ట్రక్చర్ మ్యాపింగ్, ఆధార్ అప్‌డేషన్, ఎఫ్ ఎం డి సి , ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ , వి బి జి రాంజీ, ఎన్ ఎల్ ఎం,ఎల్ ఎస్ డి, ఎఫ్ ఆర్ ఎ , ఎన్ డి ఎల్ ఎం, ఎస్ సి ఏ ఎస్ కే ఐ, పి ఆర్ ఆర్, వ్యాక్సినేషన్ తదితర కార్యక్రమాల పురోగతిపై అధికారుల నుంచి సమాచారాన్ని సేకరించి, శాఖాపరమైన నివేదికలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కీలక ఆదేశాలు జారీ చేశారు. వైద్యాధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ తమ పరిధిలోని పశువైద్యశాలల్లో అందుబాటులో ఉంటూ రైతులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్వహించే అన్ని రకాల వ్యాక్సినేషన్లు, టీకాలు వేసే ప్రక్రియ పూర్తయిన వెంటనే ఆ వివరాలను ఆన్‌లైన్‌లో 100 శాతం అప్‌లోడ్ చేయాలి అని సూచించారు. ఉద్యోగులు అందరూ విధిగా ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక టెక్నికల్ అధికారులు, సిబ్బంది, మండల పశు వైద్యాధికారులు, పారవెట్ సిబ్బంది, పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608